TIMES OF VARTHA (03-09-2025)MA_times of varha main (13-2).qxd 9/4/2025 9:18 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 04 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 36 పేజీలు 08 వెల : 6/-




## సామాన్యులకు జైఎస్‌టి..

**56వ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు మీడియాతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ:** జిఎస్‌టి (వస్తు, సేవల పన్ను) కౌన్సిల్ 56వ సమావేశంలో మొదటి రోజున అనేక పెద్ద నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్య ప్రజలకు ఊరటనిస్తూ అన్ని రకాల జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిని తొలగించారు. జిఎస్‌టిలో ఇకపై 5 శాతం, 18 శాతం రెండు స్లాబ్‌లను మాత్రమే అమలు చేయనున్నారు. అలాగే 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్‌లను తొలగిం చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. బుధవా రం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీ తారామన్ అధ్యక్షతన జరిగిన 56వ జిఎస్‌టి కౌ న్సిల్ మొదటి రోజు సమావేశం ముగిసింది. వివి ధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనగా, అనేక ముఖ్యమైన నిర్ణయాలు ఆమోదించారు. ప్రస్తుత 12 శాతం, 18 శాతం రేట్లను కౌ న్సిల్ తొలగించింది. దీనితో ఇప్పుడు రెండు పన్ను శ్లాబులు 5 శాతం, 18 శాతం మాత్రమే ఉ ంటాయి. ఈ నెల 22 నుంచి కొత్త జిఎస్‌టి స్లా బ్‌లు అమల్లోకి రానున్నాయి. ఆర్థికమంత్రి నిర్మ లా సీతారామన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జిఎస్‌టిలో రెండు స్లాబ్‌లు మాత్రమే కొ నసాగించాలని నిర్ణయించామని అన్నారు. తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణలు ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారని అన్నారు. ఇంట్లో నిత్యం వినియోగించే వస్తువులపై 5 శాతం జిఎస్‌టి స్లాబ్‌ను కొనసాగించామని, పేదలు మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట కల్గనుందని అన్నారు. సామాన్యులు, రైతులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలను తీసుకున్నామని అన్నారు. జిఎస్‌టి నిర్ణయాలకు ప్రతి రాష్ట్రం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. అన్ని టీవీలపై 15 శాతం జిఎస్‌టి విధించామని తెలిపారు.

మిగతా 8లో..



## కెసిఆర్ పాలనలోనే స్వర్ణయుగం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మల్లన్నసాగర్, కొండపొచమ్మ సాగర్ లతో రాబోయే 50 ఏండ్ల హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చిన దార్శనికుడు కేసీఆర్ పై సిబిఐ విచారణ జరపడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రా మారావు అన్నారు. సిబిఐని మోడీ జేబు సంస్థ అని రాహుల్ విమర్శిస్తే, రేవంత్ దా న్ని ప్రశంసించడం కాంగ్రెస్ దౌర్భాగ్యస్థితికి నిదర్శనమన్నారు. పినపాకనియోజకవర్గం, మణుగూరుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు రేగా కాంతాకావు ఆధ్వర్యంలో ఎ ర్రవల్లిలో కెటిర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పా ర్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కెటిఆర్, భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు కూడా పదేళ్లలో కేసి ఆర్ చేసినంత అ భివృద్ధి చేయలేదన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ పచ్చబడుతుంటే కొంతమంది కళ్లు ఎర్రబడుతున్నాయ న్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు అనుక్షణం గుర్తు తెచ్చుకుంటుంటే ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీలు కక్షపూరితం గా అక్రమ కేసులతో కేసీఆర్ ను బద్నాం చేస్తున్నాయని ఆరోపించారు.

## పంపకాల్లో తేడా వల్లే కొట్లాటలు..



- **ఆనాడు ఎంతోమందిని జైల్లో పెట్టించారు**
- **ఇప్పుడు వాళ్లకు వాళ్లే తన్నుకు చస్తున్నారు !**
- **మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు**
- **బీఆర్ఎస్, కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్‌ని బతకనివ్వబోమన్నారు.. శాసన సభ్యుల మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు.. ఇవాళ వాళ్లే తన్నుకుని చస్తు న్నారు.. ఒకరినొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు. వాళ్లను వాళ్లే పొడుచుకునే పరిస్థితి వచ్చింది. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారు. పాపం ఊరికే పోదు. ఒకరి వెనుక ఒకరు ఉన్నారని కొంద రు మాట్లాడుతున్నారు. అంత చెత్తగాళ్ల వెనుక నేనెందుకు ఉంటాను. నేను నాయకుడిని. ఉ ంటే ముందుంటా. నా వాళ్లకు తోడుగా ఉ ంటా. వాళ్ల కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తుల తో పొడుచుకుని హరీశ్, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారని ఒకరంటే.. లేదు లేదు కవిత వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారు. మీరంతా దిక్కుమాలిన వారనే తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టారు.. అన్నం తినేవారు ఎవరైనా మీ వెనుక ఉంటారా? దయచేసి మీ కుటుంబ పంచాయితీ, మీ కుల పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడులో ప్రభుత్వం తరపున నిర్వహిం చిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 110 నెలలు అధికారంలో ఉండి నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.లక్ష కోట్లు సంపాదించినాయన పిల్లలు నేడు కత్తులతో పొడుచుకుంటున్నారు' అని సీఎం ఎద్దేవా చేశారు. పంపకాల్లో తేడా వచ్చి ఇంటిల్లిపాది తలా ఓ దిక్కు దయ్యాలై ఎవడికి వాడు బల్లేలు తీసుకుని వీపున పొడుచుకునే పరిస్థితి వచ్చిందన్నారు. "లక్ష కోట్ల ఆస్తులిచ్చిండు. ఫాంహౌస్‌లు ఇచ్చిండు. టీవీలు, పేపర్‌లు ఇచ్చిండు. కానీ ప్రశాంతత ఇవ్వగలిగిండా?" అని ప్రశ్నించారు. దోపిడీ సొమ్ము కుటుం బంలో చిచ్చు పెట్టిందన్నారు. వాళ్లు వాళ్లు పొడుచుకునేది వదిలిపెట్టి.. తీసుకొచ్చి మనకు పూస్తున్నారని చెప్పారు. వారి పం చాయతీపై తమకెలాంటి

మిగతా 8లో..

## రామన్నా.. నాన్న ఆరోగ్యాన్ని, పార్టీని కాపాడుకో

- **కాళేశ్వరం డబ్బుతో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ ఫండింగ్**
- **హరీశ్‌రావు వల్లే విజయశాంతి, ఈటల బీఆర్ఎసను వీడారు**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**
- **బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోష్‌రావుపై కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్ అవినీతి వల్లే కేసీఆర్‌కు సీబీఐ మరక అంటిందని చెప్పారు. కాళేశ్వరం అవినీతి డబ్బుతోనే హరీశ్‌రావు 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు సొమ్ములు ఇచ్చారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను తన వెంట ఉంచుకొని పార్టీకి నష్టం చేయాలన్న కుట్రతోనే పార్టీ ఫండ్ కాకుండా ఆయన సొంత డబ్బులు ఇచ్చారన్నారు. ఆ ఎమ్మెల్యేల పేర్లూ తనకు తెలుసని, వారికి ఇబ్బంది కలిగించే ఉద్దేశం లేదు కాబట్టి వారెవరన్నది బయటపెట్టనని చెప్పారు. అలాగే సిరిసిల్లలో కేటీఆర్‌ను ఓడించేందుకు హరీశ్ ఓ వ్యక్తికి రూ.60 లక్షలు ఇచ్చారని.. అతనే తనకీ విషయం చెప్పారని అన్నారు. అత్యధిక ధనదాహం ఉన్న సంతోష్‌రావు ఏకంగా అడవులను కొట్టేయాలని చూశారని.. ప్రభుత్వం



హరితహారం చేపడితే, ఆయన గ్రీన్ చాలెంజ్ పేరుతో కోట్లు కొల్లగొట్టారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్‌రావు ఇళ్లల్లో బంగారం ఉంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు.

మిగతా 8లో..



## ఏఐ క్యాపిటల్‌గా తెలంగాణ

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


తెలంగాణను 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్‌మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్‌కు చెందిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందన్నారు. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందని అభిప్రాయపడ్డారు. "కొత్తగా ప్రారంభమైన జీసీసీ ద్వారా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుంది. జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తయారీ, విద్య, ఎఫ్ఎంసీజీ, రిటైల్ తదితర రంగాలకు సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఆపరేషన్ సేవలను అందిస్తుంది' అని మంత్రి వివరించారు. జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలమని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గతేడాది 70 జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ ఏడాది 100 జీసీసీలను కొత్తగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. "ఏఐ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని అభివృద్ధి చేయనున్నాం. ప్రపంచానికి ఏఐ నిపుణులను అందించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాగర్ సీఈఓ ఆంద్రూ రోస్కో, చీఫ్ డిజిటల్ ఆఫీసర్ గోపీనాథ్ పోలవరపు, చీఫ్ కస్టమర్ ఆఫీసర్ ట్రూరు మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం.. 6న సెలవు

**హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డికి వర్తింపు**

**అక్టోబరు 11న రెండో శనివారం వర్కింగ్ డే**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గణేష్ నిమజ్జన ఊరేగింపు కారణంగా ఈ నెల 6న (శనివారం) ప్రభుత్వం సాధారణ సెలవుగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉ త్తర్వులను జారీ చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలకు సెలవు ఉంటుందని తెలిపింది. శనివారం సెలవు ఇస్తున్నందున... అక్టోబరు 11న రెండో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలకు పని దినం(వర్కింగ్ డే) వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

## భారత్ భారీ సుంకాలతో చంపేస్తోంది: ట్రంప్

**న్యూయార్క్ :** భారత్ సహా కొన్ని దేశాలు అమెరికాను భారీ స్థాయి సుంకాతో చంపేస్తున్నాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. అమెరికాను, దేశ ప్రయోజనాలను భారత్ విధ్వంసం చేస్తోందని విమర్శించారు. అమెరికా భారీ సుంకాలతో ఇప్పుడు భారత్ దిగివచ్చిందని, అమెరికా సరుకులపై ఎటువంటి టారీఫ్‌కు దిగబోమని ఇప్పుడు ప్రతిపాదించిందని ట్రంప్ ది స్కాట్ జెన్నింగ్స్ రేడియో షోకు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రపంచ దేశాల సుంకాలపై తనకు పూర్తిగా అవగావహన ఉందని , తమ భారీ స్థాయి సుంకాలతో ఇకపై సుంకాలు పడకుండా చేస్తామని రాజీకి వచ్చారని చెప్పారు . భారత్ నుంచి వెలువడ్డ ప్రతిపాదన గురించి ఆయన అధికారికంగా వెల్లడించలేదు. భారత్ ఇంతకాలం తమ టారీఫ్‌లతో అమెరికాను చంపే స్తూ వచ్చింది. సుంకాల గురించే భారత్ అమెరికా మధ్య ఉద్రిక్తత నెలకొంది. పలు రకాల అంతర్జాతీయ పరిణామాలకు దారితీసింది. వ్యాపార వాణిజ్య సంబంధాలపై భారత్ తమతో కయ్యానికి దిగుతోంది. భారత్ అమెరికాపై అత్యధిక సుంకాల కు దిగింది. ఇక చైనా , బ్రెజిల్ తమపై సుంకాల దాడిని తీవ్ర తరం చేశాయి. ఇతర దేశాలతో పోలిస్తే తనకు ఈ టారీఫ్‌లపై బాగా అవగావహన ఉందన్నారు. తాము విధించిన సుంకాలతో ఇప్పుడు భారత్ దారికి వచ్చిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అ

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
04-09-2025
2

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని నాగారం ఎఎస్ఐ భగవాన్ అన్నారు. పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కే నరసింహ ఉత్తర్వుల ప్రకారం నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,ఎస్సై ఐలయ్య ఆదేశానుసారంగా ఏఎస్ఐ భగవాన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలోని గణేష్ మండపం వద్ద బుధవారం పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ భగవాన్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద మతసామరస్యత కలిగి కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని,డీజేలు పెట్టవద్దని నిర్వాహకులు సమయపాలన పాటించాలని, ఈత రానివారు చెరువు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. ప్రశాంతతకు భంగం కలిగించే పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించవద్దని సూచించారు. నిర్వాహకులు నిమజ్జనం జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సిహెచ్ నరసింహ,హెూంగార్డులు సైదులు, సైదయ్య,గణేష్ మండపాల నిర్వహకులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు క్లర్క్ పోస్టులకు అర్హత

**గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం మేరకు నిర్ణయం**

**సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశాలు జారీ**

**త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసితో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్/ మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను సైతం చేర్చి గ్రేడ్ -3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేని పక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది. ఇదీ నేపథ్యం ఈ ఏడాది జూన్ 27న జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)చేసిన ప్రతిపాదన పై యాజమాన్యం స్పందించి, ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి, నివేదికను సమర్పించారు. దీనిపై సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ, ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి, వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని, పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

## నిత్యవసర సరుకులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్/కామారెడ్డి



కామారెడ్డి వరద బాధితులకు డాక్టర్, బి ఆర్ అంబేద్కర్ సేవాసమితి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భూ0పల్లి భీమ్ రావు, ఆధ్వర్యంలో సేవాసమితి అధ్యక్షులు గాలి గాని రాజయ్య, అంజన్ రెడ్డి, గంగ స్వామి , నల్లనరసయ్య సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఇటీవల కురిసినభారీ వర్షానికి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని పలు కాలనీ నీట మునిగాయి దీంతో ఎంతోమంది ప్రజలకు ఇబ్బందులు పడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భూ0పల్లి ,బీమ్ రావ్ ఆధ్వర్యంలోబతుకమ్మ కుంట, హౌసింగ్ బోర్డ్ కాలనీ లోనిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

## డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతం

**గుగులోత్ శంకర్ నాయక్ దూకుడు**

**ప్రజా సమస్యలపై ఆగ్రహం**

**చేరికలతో కొత్త ఊపు.. దేవిక అనుభవం తోడుగా**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి క్రమంగా బలోపేతం అవుతోంది. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ముందుకు సాగుతున్న గుగులోత్ శంకర్ నాయక్ నేతృత్వంలో పార్టీ క్రమంగా ప్రజల్లో పాతుకుపోతుంది. నియోజకవర్గంలో ఆయన సభలు, ఆయన పరామర్శలు, వివిధ మంచి చెడు కార్యక్రమాలకు హాజరు, ఆగ్రహ ప్రసంగాలుప్రజల్లో చైతన్యం రగిలిస్తున్నాయి. బ్యాంకు ఉద్యోగిగా పనిచేసిన రోజుల్లోనే అనేకమంది నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించి "సేవా మనిషి"గా పేరు తెచ్చుకున్న శంకర్ నాయక్, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అదే ధోరణిని కొనసాగిస్తున్నారు. ఈ పయనంలో ఆయనకు పెద్ద బలంగా నిలుస్తోంది భార్య దేవిక అనుభవం. గతంలో జెడ్పిటిసి సభ్యురాలిగా దేవిక చేసిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లోనూ చర్చనీయాంశమయ్యాయి.

ప్రజల్లో మమేకం : ప్రజలతో మమేకమవుతూ శంకర్ నాయక్ నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ప్రతి ఊరికి చేరుకుని సమస్యలు వింటున్నారు."బ్యాంకులో పనిచేసినప్పుడే మాకు అండగా నిలిచారు, ఇప్పుడు రాజకీయాల్లో మళ్లీ మా కోసం పోరాడుతున్నారు" అని రైతులు చెబుతున్నారు."దేవిక జెడ్పిటిసి కాలంలో చేసిన సేవలు మాకు గుర్తున్నాయి. ఈ కుటుంబం ఎప్పుడూ ప్రజల పక్కనే ఉంటుంది" అని మహిళలు పేర్కొన్నారు."శంకర్ నాయక్ అడుగులు ముందుకు వేస్తే డోర్నకల్ ప్రజల భవిష్యత్తు మారుతుంది" అని యువత ధైర్యంగా అంటున్నారు.

పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి: గత కొద్ది నెలలుగా శంకర్ నాయక్ సమక్షంలో బిజెపిలో చేరికలు విస్తృతమయ్యాయి. గిరిజన గ్రామాల నుంచి, రైతు సంఘాల నుంచి, యువజన సంఘాల నుంచి వందలాదిమంది కండువా కప్పుకున్నారు."శంకర్ నాయక్ దేవిక దంపతులు నిజాయితీగా సేవ చేస్తారని నమ్మి మేము బిజెపిలోకి వచ్చాం" అని కొత్తగా చేరిన గ్రామ పెద్దలు తెలిపారు.

అధికార పక్షంపై ఆగ్రహం : అధికార పక్ష నిర్లక్ష్యాన్ని శంకర్ నాయక్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని పాలకులు ఇక డోర్నకల్‌లో నిలబడలేరు" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘాటు విమర్శలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి

రాష్ట్ర కేంద్ర నాయకుల పరిచయాలు: శంకర్ నాయక్ రాష్ట్ర స్థాయి మాత్రమే కాకుండా, కేంద్ర నాయకులతోనూ బలమైన సంబంధాలు కొనసాగిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారాల కోసం ఆయన నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు."శంకర్ నాయక్ రాష్ట్ర, కేంద్ర నాయకులతో ఉన్న పరిచయాలను ఉపయోగించి మా సమస్యలు పరిష్కరిస్తారు" అని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో చేసిన సేవలు, దేవిక జెడ్పిటిసి అనుభవం, పార్టీలో చేరికలతో వచ్చిన ఊపు, రాష్ట్ర కేంద్ర నాయకులతో ఉన్న పరిచయాలు అన్ని కలిపి గుగులోత్ శంకర్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి ప్రధాన శక్తిగా అవతరించారు.ప్రజల వాయిస్ స్పష్టంగా చెబుతోంది.

## గణేశుని విగ్రహ దాతకు నరేష్‌కు ఘన సన్మానం

**కాంగ్రెస్ యువజన తుంగతుర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి ఎస్సీ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఈరోజు విగ్రహ దాత: కోరుకొప్పుల నరేష్ గౌడ్ తుంగతుర్తి యువజన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటూ తుంగతుర్తి ఎస్సీ కాలనీ వినాయక చవితి ఉత్సవ కమిటీ... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువ జన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, నవీన్ తుంగతుర్తి ఎస్సీ కాలనీ కాంగ్రెస్ పార్టీ వినాయక చవితి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరికంటి అశోక్,బొంకూరి నాగయ్య,బొంకూరి రవి,బొంకూరి జలంధర్,బొంకురి వెంకన్న,కొండగడుపుల నవీన్,దంతాలపల్లి మనోజ్, బొంకూరి రంజిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## రాజకీయాలు వ్యాపారం అయిపోయినవి

**అన్నేపర్తి జ్ఞాన సుందర్, అధ్యక్షులు బార్ అసోసియేషన్ తుంగతుర్తి**

టైమ్స్ ఆఫ్ వార్త, సూర్యాపేట జిల్లాలి(పోతరాజు వెంకన్న):



తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై గుంతల సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రహదారుల శాఖ మంత్రి, ఇంజినీర్ ఇన్‌చీఫ్‌కి మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు పక్కనబెట్టి రాజకీయాలు వ్యాపారమైపోయాయని విమర్శించారు. "మా ఇంటికి వస్తే ఏమిస్తావు? మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు?" అన్న స్థాయికి నాయకత్వం దిగజారిపోయిందని మండిపడ్డారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా పని చేయకపోతే, యజమానులైన ప్రజలు వారిని గద్దె దించాల్సి వస్తుందని హెచ్చరించారు. నాగారం-మద్దిరాల రహదారి నిర్మాణం ఆలస్యం కావడం, నాణ్యతలేని పనులు జరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు, నాణ్యత నియంత్రణ విభాగం కలిసి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. "ప్రజల కష్టాలు పెంచి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేస్తూ, కమీషన్ల కోసం పనులు సాగిస్తున్న పరిస్థితిని ఆపాలి" అని డిమాండ్ చేశారు. ఇకపై రహదారి పనులు నాణ్యతతో సాగాలని, కాంట్రాక్టర్ల వద్ద నుంచి వసూలు అవుతున్న కమీషన్లను అరికట్టాలని కోరారు. ఇంజనీర్ ఇన్‌చీఫ్ అత్యవసర ఉత్తర్వులు జారీ చేసి ప్యాచ్‌వర్క్ తక్షణమే ప్రారంభించాలని ఆదేశించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



నాగారం మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో వేణుమాధవ రావు హెచ్చరించారు. రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పట్ల రెవెన్యూ సిబ్బంది దురుసుగా ప్రవరిస్తూ, నెలల తరబడి దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతున్నారని, పైసలిస్తేనే పనులు చేస్తున్నారని పత్రికల్లో,చ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆయన బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడినా...ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా వారిపట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలించి, సమ స్యలను పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తు దారుల పట్ల దురుసుగా వ్యవహరించినా వారిని దుర్భాలాడినా విధుల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తు దారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సమస్యను పరిష్కరించాలన్నారు. ఆయనతో పాటు తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, డీటీ షాహిన్‌భేగం, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలో బీర్కూర్ మండల కేంద్రంలో పలువురు ఆత్మీయుల కుటుంబ సభ్యులను బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి బుధవారం నాడు పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు.బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మండల నాయకులు దుంపల రాజు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారి ఇంటికి వెళ్లి దుంపల రాజు ని పరామర్శించారు.బీర్కూర్ మండలానికి చెందిన కుటుంబ రావు తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారిఇంటికివెళ్లికుటుంబ సభ్యులను పరామర్శించారు. బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీసందీపోస్దరుడు,బాన్సువాడ పట్టణ మున్సిపల్ ఉద్యోగి ప్రదీప్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారంరోజులక్రితం మరణించారు. వారి ఇంటికి వెళ్లి సందీపని వారి కుటుంబ సభ్యలనుపరామర్శించి దైర్యం చెప్పారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## భూభారతి చట్టం చారిత్రాత్మకమైంది

**బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, బాన్సువాడ:

భూభారతి చట్టం అద్భుతమైందని, ప్రజలకు సులభంగా అందుబాటులోకి వచ్చిన చట్టంగా చరిత్రలో నిలిచిపోతుందని బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్ల శ్రావణి దేవేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి వెబ్‌సైట్ ద్వారా అనేక అక్రమాలు జరిగాయని, భూ తగాదాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతోందని పేర్కొన్నారు. ఆరు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న తమ భూమి రిజిస్ట్రేషన్‌ను కేవలం 15 నిమిషాల్లో పూర్తిచేసుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి (ఐఏఎస్), తహసీల్దార్ వరప్రసాద్, నాయబ్ తహసీల్దార్ గంగాప్రసాద్, సిసి అంజు, సిసి జగన్, ఆర్.ఐ. అశోక్ కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పెద్దపట్ల దేవేందర్ రెడ్డి, ఆయన తల్లి విజయమ్మ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, బోర్లం మాజీ మసీదు సెక్రటరీ సయ్యద్ మంజూరు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
04-09-2025



# బీసీలకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం కాంగ్రెస్ పై లేదు

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టకుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేసిందని, మొక్కుబడులుగా కమిటీలు వేస్తూ, చివరకు కులగణన రిపోర్టును సైతం బయట పెట్టలేదని, అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి, దానిని 9వ షెడ్యూల్లో చేర్చితే, 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉం టాయని, అప్పుడే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయ స్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదని, బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ భావిస్తే తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లి ఉంటే బీసీ రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం బీసీ సమాజంలో కలిగేదన్నారు. నేడు రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది అగ్రవర్ణాల నాయకులే అయినందున వారి రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీఓలతో 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు కొట్టివేయడం చూస్తామని, గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదేవిధంగా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దని

## హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు తో పాటు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం 8వ రోజు అధ్యక్షులు హట్కరి దత్తు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ దాతలుగా నిలిచిన వారికి గణేష్ మండల్ నిర్వాహకులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నారులు, యువకులు, మహిళలు, తదితరులున్నారు.

## గణేష్ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఎస్సై ఆంజనేయులు**



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపు కోవాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. మంగళవారం బిక్కనూర్,జంగంపల్లి, పెద్ద మల్లారెడ్డి ప్రతిష్టించిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయాలని చెప్పారు. గణేష్ మండపం నిర్వాహకులతో గ్రామ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన డీజే బాక్సులు పెట్టిన కేసు నమోదు చేస్తామన్నారు. యువజన సంఘ సభ్యులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ విషయంలో డీజే లకు అనుమతి లేదు కావుననిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

## సెక్యూరిటీ సిబ్బందిపై యాజమాన్య చిన్నచూపు

**లాభాల ప్రకటన,35శాతం వాటాకై గుర్తింపు సంఘం జేఏసీ ఏర్పాటు చేయాలి**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**
సింగరేణి ఆస్తులకు రక్షణ కల్పిస్తున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందిని యాజమాన్యం చిన్నచూపు చూస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ ఆరోపించారు. బుధవారం ఆయన పరేడ్ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బందిని ఆయన కలుసుకొని, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాడర్ స్కీం పదోన్నతులు ఇప్పించామని గొప్పలు చెబుతున్న ఏఐటియుసి నాయకులు భద్రత సిబ్బందికి బూట్లు, యూనిఫామ్ క్లాత్ ఇప్పటివరకు ఇవ్వకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒకవైపు సంస్థలో సెక్యూరిటీ సిబ్బంది తగ్గిపోతున్న పెంచుకోవడంపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదన్నారు. గత పది సంవత్సరాలకు పైగా సింగరేణి సెక్యూరిటీ విభాగంలో రిక్రూట్మెంట్ లేకుండా ఉన్న వారితోనే కాలం గడుపుతున్నారని, పైగా ప్రైవేటు సెక్యూరిటీని పెంచుకోవడంలో ఆసక్తి చూపుతున్నారని విమర్శించారు. ప్రతి సంస్థకు భద్రత విభాగం చాలా కీలకమని, ఇప్పటికైనా యాజమాన్యం సెక్యూరిటీ విభాగాన్ని పటిష్టం చేసేలా, కొత్తగా వస్తున్న యువతతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారు పని చేస్తున్న చెక్ పోస్టులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు ఏఐటీయూసీ నాయకులకు గుర్తింపు సంఘంగా వారి బాధ్యతను గుర్తు చేస్తే, వారు విమర్శలు అనుకుంటున్న తీరు సరైనది కాదని సూచించారు. లాభాలను ఇప్పటికి చెప్పకుండా ఆలస్యం చేస్తున్న యాజమాన్య తీరును వ్యతిరేకిస్తూ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అన్ని కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి, పోరాటానికి పిలుపులు ఇవ్వాలని సూచించారు.

## మోడీకి కృతజ్ఞతలు తెలియజేసిన రామేశ్వర్ పల్లి బిజెపి కార్యకర్తలు..




**టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తుంది. భారతదేశంలోని నిరుపేదలు ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో మోదీ సర్కార్ ప్రతిష్టాత్మకంగా కరోనా కాలంలో ఉచిత రేషన్ పథకాన్ని ప్రారంభించింది. దీని కింద ప్రతి నిరుపేదకు 5 కిలోల వరకు ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తుంది. మోడీ ప్రభుత్వం ఈ 5 కిలోల ఉచిత రేషన్ బియ్యాన్ని 2029 వరకు దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఇవ్వనుందని బిజెపి కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేశ్వర్ పల్లి గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి ,విలాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సందుగారి సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి బల్ల బాలింగం, మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి కుడిక్యాల ఏక్ నాథ్, సీనియర్ నాయకులు తక్కల రాజిరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబాడీల జోలికి వస్తే ఖబర్దార్..

**తక్షణమే కాంగ్రెస్ నుంచి తెల్లం వెంకట్రావు, సోయం బాబురావుని సస్పెండ్ చేయాలి**

**ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మహబూబాబాద్:**
లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎల్హెచ్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ఆర్అండ్బి గెస్ట్హౌస్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి వరంగల్ ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే లంబాడీలపై కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లంబాడీలు చట్టపరంగానే 1976లో ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారని, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంట్ బిల్లుతో, రాష్ట్రపతి ఆమోదంతోనే ఇది అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో దాదాపు 65 లక్షల లంబాడీలు ఉన్నారని, గిరిజనులు%-%లంబాడీలు కలిసిమెలిసి జీవిస్తున్నారని తెలిపారు. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "మన హక్కుల కోసం అందరం ఏకమై పోరాటం చేద్దాం" అని లంబాడీ నాయకులు పిలుపునిచ్చారు.

## అన్ని గ్రామాల్లో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూర్ మండల కేంద్ర పరిధిలో అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్, హేమిమా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండా లని సూచించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసిమందులు ఇవ్వ డం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, పెద్ద మల్లారెడ్డి, బస్వాపూర్, కాచాపూర్,ఏ ఎన్ఎం,లు హేమలత, స్వరూప ఆశ వర్కలు సిబ్బంది పాల్గొన్నారు



## ఆర్ఎస్ఎస్ ,శతాబ్ది ఉత్సవాల స్వయం సేవకుల పేర్లు నమోదు చేసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
హిందువు ఐక్యతను ప్రతి ఒక్కరు చాటిచెప్పాలని జిల్లా ఆర్ఎస్ఎస్ ,ప్రతినిధి మోహన్ రెడ్డి కోరారు. బుధవారం బిక్కనూర్ మండలం జంగంపల్లిలో ఆర్ఎస్ఎస్, శతాబ్ది ఉత్సవాల స్వయం సేవకుల పేర్లను నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వదేశీ భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. శతాబ్ది ఉత్సవాలలో ప్రతి హిందూ స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించారు.

## బస్వాపూర్లో డెంగ్యూపాజిటివ్

**ఇంటిని సందర్శించిన వైద్యాధికారులు**

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**
బిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసు వచ్చినటువంటిఇంటిని సందర్శించి. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్యను అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికా రి వెంకటరమణ, ఆరోగ్యకార్యకర్త సతీష్, ఏఎన్ఎం, యాదమ్మ, ఆశా,కార్యకర్తలు రజిత సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం


**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఘనంగా నిర్వహించిగణేష్ పూజ పూర్తయిన తర్వాత గణేష్ నిమజ్జన యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు .పిల్లలందరూ కలిసి కోలాటాలతో చిందులు వేస్తూ గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు అందరూ కలిసి పిల్లలతో సందడి చేస్తూ క్రమ పద్ధతిలో గణేష్ నిమజ్జనాన్ని కొనసాగించారు. పిల్లలకు పర్యావరణహితాన్ని బోధిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించే గణేష్ ప్రతిమలను పూజించాలని టీచర్లు పిల్లలకు తెలియజేశారు. గత ఆరు సంవత్సరాలుగా సిద్ధార్థ విద్యాలయ ఆధ్వర్యంలో పర్యావరణహితాన్ని కోరే మట్టి గణపతిని మాత్రమే పూజిస్తున్నామని సమాజంలో మేము కూడా మా వంతు పాత్ర పోషిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, మోహన్, రవి ,బాబు టీచర్లందరూ గణేష్ నిమజ్జనం లో విద్యార్థులు ఉ పాధ్యాయులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు ఎంతో గొప్పవి

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కామారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి,అన్నారు. బుధవారం బిక్కనూరు మండలం తిప్పా పూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను మహిళా ఉపాధ్యాయురాలనుసత్కరించారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి ఉపాధ్యాయులు , తీర్చిదిద్దుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు తదితరులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
04-09-2025


# గ్రామ పాలనాధికారుల నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
గ్రామీణ స్థాయిలో పరిపాలన సులభతరం చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్ తెలిపారు. బుధ వారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామకం సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, నియామక ఉత్తర్వుల పంపిణీ, మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 5న హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమైనదిగా భావించి తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంచార్జ్ మంత్రులు, స్థానిక మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించాలని తెలిపారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే నియమించబడిన గ్రామ పాలన అధకారులను దృష్టిలో ఉంచుకొని, ప్రతి జిల్లా నుండి హైదరాబాద్ లోని హైటెక్ సిటీ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, సకాలంలో నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పాలన అధికారులుగా నియమించబడే వారికి తమ స్వగ్రామం, మండలం, నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దంపతులకు నిర్దిష్ట పరిస్థితులలో విశేష మినహాయింపులు ఇవ్వవచ్చునని, సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ప్రతి క్లస్టర్ కు తగిన అభ్యర్థిని నియమించేందుకు జిల్లా కలెక్టర్ సమీక్షించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ లో జరగనున్న నియామక ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు. సెప్టెంబర్ 5న ఉదయం 8.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) పి చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేరా యువభారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవ కార్యక్రమాన్ని నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో గల గిరిజన బాలికల గురుకుల విద్యాలయంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ వర్షం కారణంగా ఈనెల 29న నిర్వహించాల్సిన జాతీయ క్రీడా దినోత్సవం హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం భారత ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. దాన్ని ఈరోజు ఈ గిరిజన గురుకుల విద్యాలయంలో అమ్మాయిలకు తగ్గాఫ్ వార్ కబడ్డీ చెస్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ కచ్చితంగా క్రీడలు ఆడుతూ వ్యాయామం యోగ చేస్తూ ఫిట్ ఉంటూ ఫిట్ ఇండియాను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం మేరా యువభారత్ ది అన్నారు.

# కేకే ఓసిపిని సందర్శించిన ఏరియా నూతన జిఎం రాధాకృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఏరియాలోని కేకే ఓసీపీని బుధవారం ఏరియా నూతన జిఎం గా బాధ్యతలు స్వీకరించిన జిఎం ఎన్ రాధాకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసీసీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్ లు నూతన జిఎం కు శాలువాతో ఘనంగా సన్మానించి , పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏరియా జిఎం రాధాకృష్ణ ఓసీసీ లో ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓసీపీ లో డంపర్ విభాగాన్ని పరిశీలించి, యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని, బ్రేక్ డౌన్ లు తగ్గించి, పరికరాలు సక్రమంగా నిర్వహించాలని సంపత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం ఆర్ విజయ్ ప్రసాద్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, ఓసిపి అధికారులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కౌసల్య చిత్రపటానికి నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యురాలు బైరు కౌసల్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి, రైతు సంఘం కార్యదర్శి తోటకూరి వెంకట నరసయ్య,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు,సిపిఎం కార్యదర్శులు రౌతుఅప్పారావు ,కందరబోయిన కొండలరావు, సిపిఎం నాయకులు సామినేని అప్పారావు, బైరు రామయ్య , బైరు వెంకట్ కుమార్,గ్రామ పెద్దలు తాత శ్రీను,అనగానిమంగయ్య,బైరు వెంకటేశ్వర్లు , అనగానిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాడుకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నాడు విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాజీపేట్ పీహెచ్సీ వైద్యులు ఇమ్రాన్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య జాగ్రత్తల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని విద్యార్థిని, విద్యార్థులు మరువరాదని,ఆరోగ్యం పట్ల అవసరమగు అన్ని వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాప, ఎం.ఎల్.హెచ్.పి. తిరుమలేష్, ఆరోగ్య కార్యకర్తలు కల్పన, జ్యోతి, రామచందర్ తో పాటు ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# గురుకుల హాస్టళ్లలో ఎలుకల కలకలం- చిరుత పులి సంచారం

**టైమ్స్ ఆఫ్ వార్త, బాన్సువాడ:**



కామారెడ్డి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గురుకులాల పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట, బోర్లం క్యాంప్ బాలికల హాస్టళ్లలో ఎలుకలు పిల్లలను కరిచి గాయపరిచిన ఘటనలు చోటుచేసుకున్నాయని, గాయపడినవారిని ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారని తెలిపారు. ఇంకా పలువురు విద్యార్థులు అనారోగ్యంతో ఉన్నారని, ఇది ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణమని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ఎలుకల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. అదనంగా, బోర్లం క్యాంప్ హాస్టల్‌లో కోతుల బెడద, నీటి కొరత సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బిక్నూర్‌లోని బాలుర (సీవోఈ) కాలేజీ పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ స్వయంగా నిర్ధారించారని, రెండు సార్లు విద్యార్థులు కూడా చూశారని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు పాదముద్రలను గుర్తించారని, కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కొత్తపల్లి సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేపించండి

**ఎంపిడిఓ కు గ్రామ పంచాయతీ కార్మికుల వినతి**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
గత సంవత్సరం పంచాయతీ కార్మికుల కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు చేపించిన ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ ఈ నెల 8వ తారీఖు తో గడువు ముగుస్తున్నందున ఈ సంవత్సరం రెన్యువల్ చేపించాలని,మరియు జనరల్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని,దసరా పండుగ వస్తున్న తరుణంలో 2 నెలల పెండింగ్ వేతనాలు చెల్లింపు చేయాలని,వర్షాకాలం నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు అవసరమయిన రైన్ కోట్లు,షూస్, గ్లోవ్స్,సోప్స్,యూనిఫామ్స్ ఇప్పించాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్ల పూడిఅప్పారావు, మండల కమిటీ అధ్యక్షులు మోచర్లసూర్యప్రకాష్,ప్రధాన కార్యదర్శి భహాటంఫణిరాజు, సహాయ కార్యదర్శి కందిమళ్ళబుచ్చిబాబు, కోశాధికారి కొప్పులనాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పడిశాల గోపి,పోలూరిరవితేజ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరులో మహా అన్నదానం

**పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ.**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో బుధవారం నాడు శివ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో రామాలయం సెంటర్ నందు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపారు. ముఖ్యఅతిథిగా చింతకాని ఎంపీడీవో చుంచు శ్రీనివాస రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీసులు తీసుకునని మహా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చింతకాని పిఎసిఎస్ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కమిటీ సభ్యులుగ్రామ పెద్దలు పాల్గొన్నారు. శివ గణేష్ యూత్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్సిసి క్యాడెట్ల ఎంపికకు రంగం సిద్ధం..




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ లోని ఎస్ఆర్ఎంకే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి క్యాడేట్ల ఎంపికకు రంగం సిద్ధమైంది. 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 4న ప్రతిమ సంవత్సరం బిఏ, బీకాం, బిఎస్సి,విద్యార్థులకు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. శారీరక దృఢత్వం, వ్రాత పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల విద్యార్థులు సర్టిఫికెట్లతో ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ ఐ. గంగాధర్ సూచించారు. ఈ సదా అవకాశాన్ని ఆసక్తి, అర్హత, కలిగిన విద్యార్థిని, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మహా అన్నదానాన్ని ప్రాంభించిన ఎస్ఐ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని మండల కేంద్రం చింతకాని-కొణిజర్ల రోడ్ లోని పెద్ద బావి బజారు లో బుధవారం నాడు గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ షేక్ నాగుల్ మీరా పూజ కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నాగుల్ మీరా కాంగ్రెస్ జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తూము భిక్షం,చెన్నకేశవ స్వామి టెంపుల్ చైర్మెన్ యండపల్లి శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అబ్దుల్ మజీద్,పెద్దగౌండ్ల వెం కటనారాయణ,కొమ్మిని రామారావు,చింతకాని మాజీ సర్పంచ్ బండి సుభద్ర తీరపయ్య,తిపట్ల జనార్దన్ పెద్ద సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ గణపతి హోమం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**





వినాయకుని నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల లోని టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక మండలి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి-పల్లవి దంపతుల నేతృత్వంలో ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు సాయి మృదుల్ ఆచార్య మంత్రోచ్చారణ నడుమ ఘనంగా లక్ష్మీ గణపతి హోమం ను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు నెరవేరాలని, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కోర్టు కేసు సమస్యలు పరిష్కారం కావాలని హౌసింగ్ సొసైటీ సభ్యులందరూ అతి త్వరలో ఇళ్లను నిర్మించుకోవాలని ఆకాంక్షిస్తూ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, అన్ని రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలవాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యుల దంపతులు పొన్న స్వప్న-మల్లయ్య,గుండేటి అరుణ-యోగేశ్వర్,గుండేటి వసంత- వెంకటేశ్వర్,గుండేటి సత్యమ్మ-నాందేవ్, పొలంపల్లి స్వర్ణలత-వెంకటేష్, కొండ్రా పుష్పలత-బాలయ్య,వెనం కళావతి-లక్ష్మి నారాయణ,సానబోయిన పద్మావతి-సత్యనారాయణ,బెక్కం విజయలలిత- ఊషన్న,నక్క ఇందిర-రాజన్న దంపతులు, కుటుంబ సభ్యులు, నాయకులు భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, శ్రీపతి బాపురావు, భక్తులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-09-2025)MA_times of varha main (13-2).qxd 9/4/2025 9:18 AM Page 5



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామం లోని పల్లె దవాఖాన, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె దవాఖాన కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రహదారి నుండి ఆసుపత్రికి వచ్చే అటాచ్ రోడ్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనలకు లోబడి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, మందుల నిల్వలు, వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దొమ్మరి వాగు దాటేందుకు రైతుల ఇబ్బందులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**
మండలంలోని దొమ్మరి వాగుపై గల తాత్కాలిక వంతెన అధిక వర్షాలతో తెగిపోవడంతో వెంకటాపూర్ గ్రామం నుండి లేమూర్ పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధర్మసమాజ్ పార్టీ యువ నాయకుడు రామగిరి మహేందర్ తెలిపారు. బుధవారం ఆయన గ్రామ రైతులతో కలిసి వాగును పరిశీలించారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, అధిక వర్షాలతో గత 15, 20 రోజుల క్రితం వాగు తాత్కాలిక వంతెన కొట్టుకుపోవడంతో రైతులు వాగు దాటాలంటే చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ఇదే మాదిరిగా సమస్యను రైతులు ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. లేమూరు శివారులో సుమారు 12 వందల ఎకరాలను రైతులు సాగు చేస్తున్నారని, వెంకటాపూర్ తో పాటు పొన్నారం,ఆదిల్ పేట్, చిర్రకుంట తదిత గ్రామాలకు చెందిన రైతులకు సైతం లేమురు శివారులో భూములు కలవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ప్రస్తుత తాత్కాలిక వంతెన నిర్మించి, అనంతరం సమస్య శాశ్వత పరిష్కారానికై శాశ్వత వంతెన ను సైతం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాకిడి మల్లయ్య, వేల్పుల రవికుమార్, మిడివెల్లి శ్రీనివాస్,దుర్గయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# యూరియా, ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భుక్యా ఛాత్రు తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యూరియా, ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో కార్యచరణ ప్రకారం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా, ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ - పాస్ మిషన్లలో నమోదు చేయబడిన వివరాలు, సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు, నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులు, సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు, సాగు మెలకువలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట సాగు విస్తీర్ణం, యూరియా, ఎరువుల పంపిణీ, పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని, నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం, పత్తి, ఇతర పంటల దిగుబడి, కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నార్ను.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది

## ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
మంగళ వారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని రాష్ట్ర కమిటీ కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది కానీ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉన్నది అన్నారు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం నాన్ ఫైనాన్షియల్ డిమాండ్లను నెరవేర్చామని ,ఫైనాన్షియల్ డిమాండ్లను దశలవారీగా నెరవేరుస్తామని అన్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, ఉపాధ్యక్షులు సహదేవ్ రాష్ట్ర కార్యదర్శిలు జానకిరామ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతన ఏరియా జిఎంకు ఘన స్వాగతం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**
ఏరియా నూతన జిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ ను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిఎం ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, ఏరియాలో రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలని, ఏరియా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, రామకృష్ణాపూర్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, సివి రమణ, ఇగ్గేటి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు మర్రి కుమారస్వామి, హరి రామకృష్ణ, కే ఓదేలు, జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సృజన గీతిక, నాయకులు జ్యోతి, శాఖ శ్రీనివాస్, ఎండి సిరాజ్, రాజేష్ కుమార్ యాదవ్, నాగేంద్ర బట్టు లు పాల్గొన్నారు.

# ఏరియా జిఎంగా రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి ఏరియా నూతన జిఎం గా ఎన్ రాధాకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా లోని అన్ని విభాగాల హెచ్వోడీలు ఆయనకు పుష్పగుచ్చం అందించి, ఘనంగా స్వాగతం పలికారు మ. అనంతరం అన్ని విభాగాల హెచ్వోడీలు ఆయనతో సమావేశం నిర్వహించి, ఏరియా స్థితిగతులను వివరించారు. ఇంతకు మునుపు ఏరియా జిఎంగా విధులు నిర్వహించిన జి దేవేందర్ దీర్ఘకాలం సెలవుల పై వెళ్లగా, సింగరేణి యాజమాన్యం రాధాకృష్ణ ను ఏరియా జిఎంగా నియమించింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం కీర్తిశేషులు పమిడిముక్కల పూర్ణచంద్రరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన నాగమణి, నిఖిత సౌజన్యంతో జిల్లాలోని కోటపల్లి మండలం లింగన్నపేట,గ్రామ%శీ%లోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఆర్థిక సహాయము చేసిన పమిడిముక్కల నాగమణి, పమిడిముక్కల విజయలక్ష్మి, కమ్మ సేవా సమితి సభ్యుల చేతులు మీదుగా గ్రామ మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉపసర్పంచ్ బాపు ఆధ్వర్యంలో గ్రామంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సహకరించిన నాగమణి, ఆమె కుమార్తె నికిత కమ్మ సేవా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు పమిడిముక్కల నాగమణి, పమిడిముక్కల విజయలక్ష్మి, కమ్మ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొల్లి విష్ణువర్ధన్ రావు, అధ్యక్షులు వడ్డే వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగవరపు వెంకటేశ్వర్రావు, సమన్వయ కర్త బోతనపల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గంగవరపు శ్రీహరి, కార్యవర్గ సభ్యులు గద్దె శ్రీనివాస్, రావేళ్ల మహేశ్వర రావు, గంగవరపు శ్రీనివాస రావు, వాసిరెడ్డి రాజేంద్రప్రసాద్, దేవభక్తిని నాగమల్లేశ్వర్ రావు, బెజవాడ లక్ష్మినారాయణ లు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : బీఆర్ఎస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త, చింతకాని:**
చింతకాని మండలంలోని నామవరం గ్రామంలో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెసర, పత్తి పంటలు నష్టపోయాయని తెలిపారు. పంటను మార్క్‌ఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలని, అలాగే ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పెసర పంటకు ఎకరాకు రూ.30 వేల రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు రూ.50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, తక్షణమే నిల్వలు పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ కరుణాకర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా నాయకుడు మంకెన రమేశ్, మాజీ ఎంపీపీలు గురజాల హనుమంతరావు, పొనుగోటి రత్నాకర్, బొడ్డు వెంకటరామారావు, నాన్నక నరసింహారావు, పెంట్యాల నరసింహారావు, పర్సగాని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కిన్నెర గోపి కు రూ.15వేల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును అయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి ,మట్టా వెంకటరరావు ,మట్టా సాగర్, పొట్లపల్లి కోటయ్య, షేక్ ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
04-09-2025


# 'విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు'

**దేశ సమగ్రత, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు**

**నవంబర్ 20 - 22 తేదీల్లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. ఎ. స్టాలిన్**

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థను పాలకులు భ్రష్టు పట్టిస్తున్నారని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ. స్టాలిన్ అన్నారు. బుధవారం హరిత ఇందూరు హోటల్‌లో జరిగిన ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యనే సామాజిక, ఆర్థిక, రాజకీయ విలువలను ఇచ్చే సాధనమని, ఆ విద్యను పాలకులు దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్రంలో కొత్త జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యాకార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రూ. 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 20-22 తేదీల్లో జరిగే ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు విద్యార్థి సమస్యల చర్చలకు వేదిక కానున్నాయని స్టాలిన్ తెలిపారు.



**"దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలి"**

**మాజీ రాష్ట్ర నాయకురాలు పశ్య పద్మ**

భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మాజీ రాష్ట్ర నాయకురాలు పశ్య పద్మ అన్నారు. 1936లో లక్నోలో ఏర్పాటైన ఎఐఎస్ఎఫ్ 90 ఏళ్లుగా దేశ సమగ్రత, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమయ్య, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు, పలు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మహాసభల ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షుడిగా లిలిమారయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బానోతు రఘురాంఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. పడకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా నగేష్ గౌడ్, పులి అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అధ్యక్షుడు రవి చరణ్ రెడ్డి సమక్షంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షునిగా పెరుమాండ్ల నగేష్ గౌడ్ (99 టీవీ), ప్రధాన కార్యదర్శిగా పులి అనిల్ (ఏబీఎన్), కోశాధికారిగా పి. శ్రీకాంత్ (ఐ న్యూస్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా అభిలాష్ (కే6), వైస్ ప్రెసిడెంట్ గా మామిడాల అరవింద్ (టీవీ9), జాయింట్ సెక్రెటరీగా బొడ్డుల సాయి కిరణ్ (సాక్షి టీవీ), మిగతా సభ్యులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం

**హాజరైన పట్టణ ఎస్ఐ రాజశేఖర్, హారిక ప్రియా దంపతులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని యాపల్ ప్రాంతంలో గల శ్రీ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, హారిక ప్రియా దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులోకి వరద ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి చేరుతున్న వరదనీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న ఎస్ఆర్ఎస్పి, కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక పెరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో కురిసిన వర్షాలతో వాగులు, చెరువుల నుండి సైతం వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ఇన్ ఫ్లో అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్టు నుండి నీటి అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హెల్మెట్లను పంపిణీ చేసిన అద్విక తల్లిదండ్రులను అభినందించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ పరిధిలోని గూపన్ పల్లికి చెందిన కుమారి అద్విక పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు 60 హెల్మెట్లను గ్రామ ప్రజలకు సామాజిక సేవలో భాగంగా పంపిణీ చేశారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన అద్విక కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో అద్విక, వారి కుటుంబ సభ్యులను జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించి వారు చేపట్టిన మంచి కార్యక్రమాన్ని అభినందించి శాలువతో సన్మానించినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన హెల్మెట్ల కార్యక్రమాన్ని అభినందించి, మిగతావారు కూడా అద్విక తండ్రి అయిన బెన్ని చేపట్టిన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదే విధంగా వాహనదారులందరూ రోడ్డు నియమాలు పాటించి ప్రమాద రహిత నిజామాబాద్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐపి సంతోష్ రెడ్డి, కుమారి అద్విక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మాజీ సర్పంచ్ బాలకిషన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / సిరికొండ

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం పాకాల గ్రామం మాజీ సర్పంచ్ బాధవత్ బాలకిషన్ కొన్ని రోజుల క్రిందట గుండె పోటుతో మరణించారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ సర్పంచ్ బాలకిషన్ కుటుంబాన్ని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, మాజీ జడ్పీటీసీ మాన్సింగ్ నాయక్, మాజీ ఎంపీపీ బాలరాజు నాయక్, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ఆధ్వర్యంలో సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సమావేశం జరిగింది. సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ లో ఎన్నిక కాబడిన మునిపల్లి, నల్లూరు దుబ్బ తాండ, వెంకటాపూర్ గ్రామాలలో రాజస్థాన్ నుంచి వచ్చిన ఓం ప్రకాష్ డిప్యూటీ డైరెక్టర్, సి డి పి వో రావత్ రామ్, స్టేట్ కోఆర్డినేటర్ మెర్విన్ పాల్గొని మూడు రోజుల నుంచి క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలలో గమనించిన అంశాల గురించి సీ డీ పి వో లకు, సూపర్ వైజర్ లకు, పోషణ్ అభియాన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పోషణ్ ట్రాకర్ లో నింపబడిన వివరాల ఆధారముగా సపోషిత్ గ్రామ పంచాయతీలు ఎన్నిక కాబడతాయి కాబట్టి సరైన వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ కార్యాలయము నుంచి వచ్చిన ఎక్బాల్ కు జల్లాకి మంజూరు ఐన 300 అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ లు పెంచడానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.



## బిఎస్పి నూతన రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల సంయుక్త సమావేశం బుధవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించగా, ఈసమావేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఇబ్రం శేఖర్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా శేఖర్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రత్నాపురం రమేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ జంగు బాబు లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీని కలిసిన మోటడి రెడ్డి పట్టణ కార్యవర్గం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పట్టణ మొటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ అరికెల నరసారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అరికెలా నర్సారెడ్డి మాట్లాడుతూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లాలో ఉన్న అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలని సూచించారు. జిల్లా రెడ్డి బంధువులకు ఎటువంటి సహకారం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అయిన గాదరి సంజీవరెడ్డి, మోతె నవీన్ రెడ్డి.. అరికెల నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంఘ సభ్యులు వినోద్ రెడ్డి, గంగారెడ్డి, సుభాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
04-09-2025


# దమ్ముంటే కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురా ఎంపి అర్వింద్

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**కొండూరు, పెద్ద వాల్గొట్, గాడ్కోల్, వాడి వరద భాధితులను పరామర్శ**

**వరద భాదితులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం**

**ఇండ్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
నిజామాబాద్ ఎంపీ అరవింద్ కు దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సవాల్ విసిరారు. గత నెల 28న భారీ వర్షాలు పడడంతో ధర్పల్లి మండలం లోని వాడి గ్రామనికి పెద్ద ఎత్తున వరద వచ్చి చాలా అస్తి నష్టం జరిగింది. దొంగలు పద్దక కుక్కలు మొరిగినట్లు అంత అయిపోనంక వాడి గ్రామానికి ఎం పి అర్వింద్ వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం పై బురద చల్లడం మంచిది కాదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. వరద నష్టం పైన పంట, కరెంట్, ఇరిగేషన్, రోడ్డు ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి కేంద్రానికి పంపుతమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అపుడు నీకు దమ్ము వుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిజామాబాదు నియోజకవర్గం సిరికొండ, ధర్పల్లి మండలంలోని పెద్ద వాల్గొట్, చిన్న వాల్గొట్, కొండూరు, గాడ్కోల్, పాకాల, తుంపల్లి, వాడి, నడిమి తండా వరద భాదితులను నిజామాబాద్ రూరల్ డాక్టర్ భూపతి రెడ్డి పరామర్శించారు. వరద భాదితులను అందరిని ఆదుకుంటున్నామని, వారికి నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, బట్టలు ఇస్తున్నామని అన్నారు. ఇండ్లు కూలిపోయినవారి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వరద భాదితులను అన్ని విధాలుగా ఆదుకోంటామని అన్నారు. ఇప్పటికి అన్ని శాఖల అధికారులు ప్రాథమికంగా వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వనికి పంపించారాని అన్నారు. నష్టం పరిహారం రాగానే భాధితులకి ఇస్తామని అన్నారు. గ్రామాల్లోని వరద భాదితులను ప్రతి ఒక్కరిని మాట్లాడిస్తు వారికి ధైర్యం చెప్పారు. అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ డెలికెట్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, రవి, బాలరాజ్, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, సీనియర్ నాయకులు రాజారెడ్డి, సాయిలు, రాము, ప్రవీణ్ రెడ్డి, వివిధ గ్రామం శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిషోర్, శ్రీధర్, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పాండురంగారావుకు ఘనంగా వీడ్కోలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది సహజ ప్రక్రియ అని, తన 40 ఏళ్ల సేవా కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులు పి.పాండురంగారావుకు దక్కుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాండురంగారావు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించినఈకార్యక్రమానికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ...పాండురంగారావు విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు, సమాజానికి ఆయన చేసిన సేవలు అభినంద నీయమని పేర్కొన్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ కూడా పాండురంగారావు సేవలను ప్రశంసించారు.ఆయన విజయవంతమైన, సుదీర్ఘమైన వృత్తి జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాండురంగారావుకు శాలువా, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మం డల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, రాష్ట్ర బాధ్యులు లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, సతీష్ వ్యాస్, శ్రీధ ర్, పాఠశాల ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు తదితరులున్నారు.

# ప్రభుత్వం బీడీ కార్మికుల హామీలు నెరవేర్చకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
తెలంగాణలోని బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ హెచ్చరించారు.నిజామాబాద్ జిల్లా, ఎడపల్లి మండలం ,మంగల్పహాడ్‌లో బుధవారం నిర్వహించిన బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని మల్లేష్ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఆ హామీని నెరవేర్చడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కటాఫ్ తేదీ పెట్టి కొంతమందికే జీవన భృతి ఇచ్చిందని, ఆ కారణంగానే మహిళా కార్మికులు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని ఆయన వివరించారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, అర్హులైన కార్మికులందరికీ తక్షణమే జీవన భృతి అమలు చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ హామీని అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీడీ కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అదే సమావేశంలో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఈపీఎఫ్ పెన్షన్‌ను రూ. 9,000కు పెంచాలని మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ



సమావేశంలో యూనియన్ గ్రామ కమిటీ నాయకులు శ్యామల, ప్రమీల,అనురాధ, సప్న, అనిత, అంకిత,లావణ్య, సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
అకాల వర్షాలతో 20 వేల ఎస్థకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు, వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర తెలంగాణ ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోగల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాలైన నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్ పార్లమెంటలుగా, ఐదు, ఏడు గురు ఎమ్మెల్యేలు గెలిచిన తెలంగాణ బిజెపి ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో తగిన నిధులు మంజూరుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలతో కామారెడ్డి, మెదక్, సిద్ధిధపేట, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ తదితర ఉత్తర తెలంగాణ జిల్లాల పరిదిలో దాదాపు 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు, వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే 20 వేల కోట్ల రూపాయల గ్రాంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ లైన్లు యుద్ధ ప్రాతిపదికన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా నాయకులు వై. అనిల్ కుమార్, జిల్లా కమిటి సభ్యులు రాధా పాల్గొన్నారు.

# అలీసాగర్ రిజర్వాయర్ గేటు ఎట్టివేత...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలోకి ఎగువ ప్రాంతమైన కళ్యాణి,సింగీతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో అధికారులు అప్రమత్తమై ఆ నీటిని అలీసాగర్ జలాశయం లోకి మళ్లించారు. జలాశయంలోకి వరదనీరు పెద్ద ఎత్తున రావడంతో అలీసాగర్ జలాశయం గరిష్ట స్థాయికి చేరుకుంది. పెరుగుతున్న నీటి ఇన్ ఫ్లోను దృష్టిలో పెట్టుకుని, ఇరిగేషన్ అధికారులు బుధవారం ఒక గేటును తెరిచి 200క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. వరద నీటి ప్రవాహం ఉన్నంత వరకు గేటు తెరిచే ఉంటుందని, ప్రవాహం తగ్గిన తర్వాత గేటు మూసివేస్తామని అధికారులు తెలిపారు. దీంతో అలీసాగర్ జలాశయం పరిసర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# 'వైభవంగా ప్రారంభమైన కళా ఉత్సవ్'

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన డీఈఓ అశోక్**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం**
నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా బాల్ భవన్లో బుధవారం కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లాస్థాయి కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు రోజులు సాగే ఈ పోటీలలో గ్రూప్ డాన్స్, సోలో డాన్స్, గ్రూప్ సాంగ్స్, సోలో సాంగ్, ఇన్స్ట్రుమెంటల్, స్కిట్, 2డి, 3డి, డ్రాయింగ్ మొదలైన పోటీలు విద్యార్థులకు నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులంతా ఈ కళా ఉత్సవంలో చైతన్యవంతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులను సంసిద్ధులను చేసి తీసుకొచ్చిన ఉపాధ్యాయులను డీఈవో ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ బాలకృష్ణారావు, నిజాంబాద్ అర్బన్ ఎంఈఓ సాయి రెడ్డి, జూరీ కమిటీ మెంబర్స్ లక్ష్మీనాథం ఆర్. గోపాలకృష్ణ, కాసర్ల నరేష్ రావు, లక్ష్మణ్, చింతల శ్రీనివాస్, డాక్టర్ శారద న్యాయ నిర్ణేతలు ఉమాబాల, స్వప్న రాణి, జయలక్ష్మి, పాయల్, గంట్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులు ముగింపు...

**ఎడపల్లి మండలంలో గణేష్ నిమజ్జనానికి ఘనంగా ఏర్పాట్లు...**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో,గణేష్ నిమజ్జనం కోసం ఎడపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. 9వ,11వ రోజు జరగనున్న నిమజ్జనోత్సవం సందర్భంగా, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులుమరియు, సిబ్బంది నిమజ్జన ప్రదేశాల వద్ద పనుల్లో నిమగ్నమయ్యారు. నిమజ్జనం కోసం స్థానిక చెరువుల వద్ద ట్రాక్టర్లతో చదును పనులు జరుగుతున్నాయి.దీనితో పాటు, గ్రామాలలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను డస్ట్ మొరం ఉపయోగించి పూడ్చివేశారు.ఎలాంటి అపశ్రుతులు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని గ్రామ కార్యదర్శులు ప్రజలను కోరారు.మరోవైపు, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ సైతం నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు, నిమజ్జనం జరిగే గ్రామాలలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# బాధిత కుటుంబానికి రూ. 2లక్షల చెక్కు అందజేత...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పిట్ల గంగాధర్ కుటుంబానికి అండగా నిలుస్తూ, జాన్కంపేట ప్రాథమిక సహాయ సహకార సంఘం రూ. 2లక్షల ఇన్సూరెన్సు చెక్కును అందించింది. సొసైటీ సభ్యుడిగా ఉన్న గంగాధర్ ఇటీవల మృతి చెందడంతో,ఆయన కుటుంబానికి జేపీఏ ఇన్సూరెన్స్ కింద ఈ మొత్తాన్ని అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్, మరణించిన గంగాధర్ సతీమణికి, కుమారుడికి రూ. 2లక్షల విలువైన చెక్కును అందజేశారు.తమ సొసైటీలో సభ్యత్వం ఉన్నవారికి జేపీఏ ఇన్సూరెన్స్ ద్వారా ఇలాంటి ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తామని సొసైటీ ఛైర్మన్ నరేందర్ తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే అవసరమైన పత్రాలను పంపి,ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేశామన్నారు. ఆపద సమయంలో సొసైటీ అందించిన ఈ సహాయం పట్ల గంగాధర్ కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మన్ దాసరి ఒడ్డెన్న, డైరెక్టర్లు గద్దె పెద్ద సాయన్న, ఓర్సుసాయిలు, సీఈఓ ఆర్. గంగారెడ్డి, సిబ్బంది ప్రవీణ్, నర్సయ్య కూడా పాల్గొన్నారు.



# "పాలజ్ గణపతిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే"

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర గణపతిని అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వజనిక్ గణేష్ మండలి ఆలయ పూజరులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు కర్ర గణపతి ఆలయం నేటికీ ఎన్నో తారాలుగా భక్తుల నమ్మకానికి కేంద్రబిందువుగా నిలుస్తూ ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం భక్తుల ఆకాంక్షలను కోరికలను తీరుస్తుందని అన్నారు. పాలజ్ ప్రాంతంలో ఏడు దశబ్దాల క్రితం విషవ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మన నిర్మల్ జిల్లా కొయ్యబొమ్మల కళాకారుడుచే ఒకే చెక్కతో గణపతి తయారు చేసి పూజించడం అది దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం గర్వకారణం అన్నారు. కర్ర గణపతి ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని అన్నారు. గణపతిని 11 రోజులు భక్తి శ్రద్ధలతో పూజిస్తే ఎటువంటి విషవ్యాధులు దరికి చేరవణి ప్రజల విశ్వసం అన్నారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో కర్రగణపతిని పూజించి నిమజ్జనం చేయకుండా ఊరేగించి ఒక గదిలో భద్రపరచడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కర్ర గణపతి ఆశీర్వాదంతో దేశ, రాష్ట్ర ప్రజలదరు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు అనుకూల వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లను సన్మానించిన పోలీస్ కమిషనర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సన్మానించారు. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్, నవీపేట్, మెండోరా, ముగ్పాలు, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, కోటగిరి పోలీస్ స్టేషన్ లలో గల మొత్తం 15 హత్య కేసులలో 11 కేసులలో నేరస్తులకు జీవిత కారగార శిక్ష పడేటట్లు కృషి చేశారు. 4 కేసులలో పది సంవత్సరాలు జైలుశిక్ష పడేటట్లు కృషి చేశారు. పలు పోలీస్ స్టేషన్లో గల హత్య కేసులలో నేరస్తులకు జీవిత కారాగార శిక్ష పడేటట్లు కృషి చేసిన డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్, వసంత్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, రాజారెడ్డి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్యామ్ రావు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వీరందరిని పోలీస్ కమిషనర్ కార్యాలయ%శీ%లో పోలీస్ కమిషనర్ సన్మానించారు.

TIMES OF VARTHA (03-09-2025)MA_times of varha main (13-2).qxd 9/4/2025 9:18 AM Page 8



# యాదాద్రి జిల్లాలో రికార్డ్ స్థాయిలో పత్తి సాగు

### జిన్నింగ్ మిల్లుల యజమానులు రైతులకు కనీస వసతులు కల్పించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్లో రికార్డ్ స్థాయిలో పత్తి పంటను రైతన్న సాగు చేయడం జరిగిందని, సుమారు 90544 క్వింటాళ్ల పత్తి దిగుబడి రానున్నదని అధికారులు అంచనా వేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు. పత్తి కొనుగోలు, వరి కొనుగోలుకు సంబంధించి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిల్లర్లు, అధికారులతో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 113193 ఎకరాల్లో పత్తి సాగు చేయగా 90544 క్వింటలు దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేయడం జరిగిందని.. ఇందుకు తగ్గట్టుగా సజావుగా కొనుగోళ్ళు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 12 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, సి.సి.ఐ. కేంద్రాల ద్వార ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోళ్ళు ప్రారంభమౌతుందన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని. జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు.జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. వానాకాలం (ఖరీఫ్) - 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహించాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చుడాలన్నారు. ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.. హమాలీ లను ముందస్తుగా ఎక్కువమందిని ఉంచాలన్నారు. రైస్ మిల్లర్లు దగ్గర కూడా హమాలీలను ఎక్కువగా పెంచాలన్నారు. లోడింగ్, అన్ లోడింగ్ వద్ద కూడా దగ్గర కూడా త్వరగా ఈ సమావేశం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, అగ్నిమాపక అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, సివిల్ సప్లై అధికారులు రోజా రాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణ, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణా, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



### అన్నదాన ప్రసాదాలు చేసిన వీరపట్నం వినాయక ఉత్సవ కమిటీ

**టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం**

వీర పట్నం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద అన్నదాన వితరణ కార్యక్రమానికి హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.నాగరాజు, ప్రముఖ న్యాయ వాదులు అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు టేకుల రామ్ రెడ్డి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నియోజవర్గ అధ్యక్షులు సూరమోనీ సత్యనారాయణ,జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు చెరుకూరి మహేందర్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేవైఎం, విశ్వహిందూ పరిషత్ నాయకులు విజయ్ కుమార్, రాఘవేందర్ ముత్యాల శివకుమార్, ఆకుల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాలలో అతిథి ఉపన్యాసం



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం "వచన కవిత్వం - లఘు కవితా రూపాలు" అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను సాహిత్యం ద్వారా మెరుగుపరచుకోవాలని సూచించారు. ముఖ్య వక్త పద్మారాణి వచన కవిత్వంలోని మినీ కవిత, నానీలు, హైకూలు, రుబాయిలు వంటి లఘు కవితా రూపాల ప్రత్యేకతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ రామస్వామి వచన కవిత్వం, లఘు కవితా రూపాల నేపథ్యాన్ని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జీ.పీ.ఓ లకు నియామక పత్రాలు

### వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**




ఈ నెల 5న హైదరాబాద్ లోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారుల (జీపీఓ)కు నియామకపత్రాలు అందజేయబడతాయని, జీపీఓ లుగా ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కు వచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. జీపీఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా, అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి హైదరాబాద్ సకాలంలో చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు కూడా తెలియజేయాలన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి 301 మంది జీపీఓ లుగా ఎంపికయ్యారని, వీరిని 5వ తేదీన హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. నిజామాబాద్ డివిజనల్ కు చెందిన వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి, ఆర్మూర్ డివిజన్ వారు ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి, బోధన్ డివిజన్ కు చెందిన వారు బోధన్ తహసీల్దార్ కార్యాలయం నుంచి బయలుదేరి వెళ్తారని వివరించారు. కాగా, జీపీఓ అభ్యర్థులు అందరూ 5వ తేదీన ఉదయం 7గంటల వరకు పైన పేర్కొన్న ప్రాంతాలకు చేరుకోవాలని, అక్కడి నుంచి ప్రత్యేక బస్సులలో వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంపకాల్లో తేడా వల్లే కొట్లాటలు..

మొదటి పేజీ తరువాయి)..

ఆసక్తి లేదన్నారు. 2023 డిసెంబర్‌లోనే బీఆర్ఎస్ అనే కాలనాగును జనం కట్టెలతో కొట్టి చంపారనీ, ఇప్పుడు వారిని చంపాల్సిన అవసరం తనకేమీ లేదన్నారు. ప్రకృతి అనేది ప్రతి నేరస్థుడ్నీ శిక్షిస్తుందన్నారు.

### రైతులను ఒప్పించి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం : సీఎం రేవంత్

జాతీయ రహదారి, రైల్వే, విమానయానంతోపాటు మానవ వనరులు ఉన్న పాలమూరును పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో బుధవారం కార్నింగ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ కొత్త యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎవరు కాదన్నా మొదటి ముద్ద పాలమూరుకే అందుతుందని చెప్పారు. ప్రజలు సహకరిస్తే.. రాబోయే రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు ఏపీ సంపూర్ణంగా పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు సోనియాగాంధీ పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా, అది పీజీ కాలేజీగానే మిగిలిపోయిదన్నారు. విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ విషయంలో రైతులతో మాట్లాడి ఒప్పించి మంచి పరిహారం అందించాలని అధికారులకు సూచిస్తున్నామన్నారు. "కుర్చీలో కూర్చుంది మీ పాలమూరు బిడ్డ.. ఏదైనా మొదటి ముద్ద మీకే పెడతాను.. ఇది నా బాధ్యత, నైతిక ధర్మం.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.. రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుంటే మనకు మనమే మరణ శాసనం రాసుకున్నవాళ్లం అవుతాం" అని సీఎం అన్నారు.

## రామన్నా.. నాన్న ఆరోగ్యాన్ని, పార్టీని కాపాడుకో

మొదటి పేజీ తరువాయి)..

"నాన్నా.. జాగ్రత్త. మన కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసి, బీఆర్ఎస్ పార్టీని ఆక్రమించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి" అంటూ తండ్రి కేసీఆర్‌ను హెచ్చరించారు. బీఆర్ఎస్ నుంచి కవితను సస్పెండ్ చేసిన నేపథ్యంలో బుధవారం జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీశ్, సంతోష్‌ల అవినీతిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి, హరీశ్ ఒకే విమానంలో ప్రయాణం చేసిన విషయం నిజం కాదా..? అని కవిత ప్రశ్నించారు. ఆ రోజే వాళ్లిద్దరి మధ్య బంధం పెరిగిందని, తాను చెప్పేది తప్పయితే హరీశ్ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌కు హరీశ్ సరెండరైన తర్వాతే తనపై కుట్రలు మొదలయ్యాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి చేసిన రాజీనామా లేఖను కేసీఆర్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు పంపుతున్నట్లు కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు తాను, కేసీఆర్, కేటీఆర్ కలిసి ఉండకూడదని కుట్రలు చేశారని ఆరోపించారు. తమ కుటుంబం విచ్ఛిన్నమైతే బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలని హరీశ్‌రావు, సంతోష్‌రావు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే మొదట తనను బయటకు పంపారని, రేపు రామన్నకూ ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. "ఆరడుగుల బుల్లెట్టు స్వార్థం వల్లే ఈ రోజు నాకు గాయమైంది. రేపు రామన్నకు, మరో రోజు నాన్నకూ ప్రమాదం తప్పదు" అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో మాట్లాడి రెండో అభ్యర్థిని పెట్టాలని హరీశ్‌రావు ప్రతిపాదించారని.. ఆ విషయం బీజేపీ ఎమ్మెల్యే ఒకరు తనకు చెబితే, కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని కవిత వెల్లడించారు.

## గణేష్‌ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### -ఎస్సై ఆంజనేయులు



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. బుధవారం కాచాపూర్, తిప్పాపూర్, బస్వాపూర్, కంచర్ల , గ్రామాలలోని యువత, గణేష్, మండపం నిర్వాహకులతోప్రతిష్టించిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయాలని చెప్పారు. గణేష్ మండపం నిర్వాహకులతో గ్రామ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన డీజే బాక్సులు పెట్టిన కేసు నమోదు చేస్తామన్నారు. యువజన సంఘ సభ్యులు పోలీసులకు సహకరించాలని తెలిపారు.ఈ విషయంలో డీజే లకు అనుమతి లేదు కావుననిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.



## షైన్ హై స్కూల్ లో ఘనంగా జరిగిన సోచ్ సంస్థ వారి ఇన్స్పిరేషనల్ ప్రోగ్రాం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని రావినూతల షైన్ హై స్కూల్ లో సోచ్ సంస్థ వారి ఇన్స్పిరేషనల్ ప్రోగ్రాం ని షైన్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసారు..ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ జీవితం లో ఏదైనా సాధించాలంటే మనషులలో లోపం అడ్డురాదని, దృఢ సంకల్పం, పట్టుదల ఉంటే సాధించవచ్చని అది సోచ్ సంస్థ వారు నిరూపించారని అన్నారు... ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్ లో నిర్వహించినందుకు సోచ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు...ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలోనే స్వర్ణయుగం

మొదటి పేజీ తరువాయి)..

రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ఆగమాగమైందని, ప్రజలంతా కేసీఆర్ పాలననే తిరిగి కోరుకుంటున్నారని కేటీఆర్ చెప్పారు. కేవలం 21 నెలల కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు విసిగిపోయారని, కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని ప్రతి ఒక్కరూ అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు హామీల జాతర, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. 'వ్యవసాయ సొసైటీల ముందు రైతులు చెప్పుల వరుసలు పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ కల్పించిందన్నారు. ఆనాటి దుర్భర రోజులను మళ్లీ తీసుకొస్తా అని చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను నిజాయితీగా మోసం చేశాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2014లో వ్యవసాయ దిగుబడుల్లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను, కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం చేసి దేశానికి అన్నం పెట్టే స్థాయికి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు కేటీఆర్. సముద్ర మట్టానికి 80 మీటర్ల ఎత్తున ఉన్న మేడిగడ్డ నుంచి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్‌కు రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించే అద్భుతమైన, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం అన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు.

సింగరేణి కార్మికుల సంక్షేమానికి అండగా నిలిచాం : సింగరేణి కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందన్న కేటీఆర్, వారసత్వ ఉద్యోగాలు కల్పించడం నుంచి ఆరోగ్య సమస్యల వరకు అన్ని విధాలా అండగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన పది హామీల్లో ఎనిమిదింటిని పూర్తిగా, రెండింటిని పాక్షికంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. అయినప్పటికీ సింగరేణి ప్రాంతంలోని 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయిందనే దానిపై లోతుగా అధ్యయనం చేయాలన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999